# దేవుడు హోషేయాకు తన కుటుంబాన్ని బలపర్చుకోవడం నేర్పించాడు.

పిల్లలకు బోధించేవారు F2b పాఠం చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "దేవా మా కుటుంబాలు నీవు మాకిచ్చిన బహుమానం. ఒక క్రైస్తవ కుటుంబంగా జీవించడంలోని సంతోషాన్ని కనుగొనడానికి మాకు సహాయం చేయి. మా పిల్లలు నిన్ను తెలుసుకునేలా వారిని పెంచడానికి మాకు సహాయం చేయి. అదే విధంగా ఒకరినొకరు నిజంగా ప్రేమించుకోవడం అంటే ఏమిటో మేం వారికి చూపించడానికి సహాయం చేయి".

**1. దేవుని వాక్యం వినడానికి మీ హృదయాన్ని సిద్ధపర్చుకోండి.**



హోషేయా 3వ అధ్యాయం లో క్షమాగుణం కలిగిన ఒక మంచి భర్తను గూర్చిన ఉదాహరణను కనుగొనండి.

- హోషేయా తన భార్య పట్ల చూపించిన ప్రేమ దేవుడు తన ప్రజల పట్ల చూపించిన ప్రేమవంటిదని ఎలా చెప్పవచ్చు?
- హోషేయా ఏ పాపాల విషయంలో తన భార్యను క్షమించాడు?

**2 మరియు 3 వచనాలలో హోషేయా** తన భార్యకు సేవ చేసిన విధానం కనుక్కోండి.

**ఎఫెసి 5:21–33లో** పౌలు భార్యలకు మరియు భర్తలకు ఇచ్చిన సలహాలను చూడండి.

- క్రైస్తవులందరు ఒకరి పట్ల ఒకరు ఏం చేయాలని బైబిలు చెప్తుంది? (21వ వచనం)
- భార్య తన భర్తతో ఎలా ప్రవర్తించాలి?
- భర్త తన భార్యను ఎటువంటి ప్రేమతో ప్రేమించాలి?

**1 సమూయేలు 3వ అధ్యాయంలో** ఒక విధేయుడైన కుమారుడు మరియు ఇద్దరు అవిధేయులైన కుమారులను గూర్చిన ఉదాహరణను చూడండి.

- సమూయేలు ఒక చిన్న బాలునిగా ఉన్నప్పుడు దేవునికి ఎలా సేవ చేశాడో 2–10 వచనాలలో చూడండి.
- ఏలీ స్వంత కుమారులను క్రమ శిక్షణలో ఉంచడంలో ఎలా విఫలమయ్యాడో 13వ వచనంలో చూడండి.
- తమ అవిధేయత విషయంలో పశ్చాత్తాపపడని కుమారులకు 14వ వచనంలో ఏ హెచ్చరిక ఉంది?

**ఎఫెసి 6:1–4లో** పిల్లలు తల్లి తండ్రులకెలా లోబడాలో మరియు తల్లిదండ్రులు దేవునిలో తమ పిల్లలనెలా పెంచాలో కనుక్కోండి. తమ పిల్లలు దేవున్ని సేవించేలా పెంచడానికి తల్లిదండ్రులు చేయవల్సిన పనులు క్రింద ఇవ్వబడ్డాయి:

- పిల్లలకు బైబిలు కథలు చెప్పడానికి, వారితో కలిసి పాడడానికి ప్రార్థించడానికి మరియు వాక్యాన్ని కంఠస్థం చేయడానికి ప్రతిరోజు కొంత సమయం వెచ్చించండి. ఒక వేళ మనం సరిగ్గా బోధించినట్టయితే, సమూయేలు వలె పిల్లలు బాల్యం నుండే దేవున్ని సేవించడం ప్రారంభిస్తారు.
- పిల్లలకు పది ఆజ్ఞలు,యేసు ఇచ్చిన ఆజ్ఞలు, సామెతలు మరియు క్రొత్త నిబంధనలో ఆచరణాత్మకంగా మనం ఒకరినొకరం ప్రేమించుకోవాల్సిన విధానాలను తెలిపే నియమాలను నేర్పించాలి.
- ఆరాధన కార్యక్రమంలో పిల్లలను కూడా పాల్గొనేలా చేయాలి. వారు కూడా పాటలు పాడేలా, కంఠత వాక్యాలు చెప్పేలా, చిన్న చిన్న నాటికలు ప్రదర్శించేలా ప్రోత్సహించండి.
- ప్రతిసారి పిల్లలను వారివారి వయసుల వారిగా విభజించకండి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు బోధించే అవకాశం ఇవ్వండి.
- పిల్లలు తప్పు చేసినప్పుడు వారిని ప్రేమతో సరిదిద్దండి. కోపంతో కాదు. వారికి పాటించడానికి కష్టమనిపించే కఠిన నియమాలను విధించి నిస్పృహకు లోను చేయకండి.

- ఇతరులకు సేవచేసే అవకాశం పిల్లలకు కూడ ఇవ్వండి.

**2. మీ జతపని వారితో కలిసి వారమంతటికొరకు కొర్యక్రమాలను రూపొందించుకొండి.**

- ☐ మీ సహవాసంలోని కుటుంబాలను దర్శించి, వారు తమ పిల్లలతోపాటు చేసే అను దిన కుటుంబ ప్రార్థనలకు ప్రణాళిక రూపొందించుకోవడానికి సహాయం చేయండి.
- ☐ సంఘ నాయకులు తమ తమ కుటుంబాలతో కలిసి ప్రార్థించడానికి సమయం కేటాయించుకొనేలా ప్రోత్సహించండి. క్రైస్తవ నాయకులు తమ కుటుంబాలను నిర్లక్ష్యం చేసేలా సాతాను తరచుగా శోధిస్తుంటాడు. క్రైస్తవ నాయకుల కుటుంబాలను బలహీనపర్చి తద్వారా వారి పరిచర్యను నాశనం చేయడానికి మన విరోధి అవకాశం కోసం చూస్తుంటాడు.
- ☐ సమస్యలున్న కుటుంబాలను దర్శించి తమ కుటుంబాలను వారు ఎలా బలపర్చుకోవాలో సలహాలనివ్వండి. దానికి కొన్ని మార్గదర్శక సూత్రాలు క్రింద ఇవ్వబడ్డాయి.
  1. మీరు సలహాలేవీ చెప్పక ముందు కుటుంబంలో సమస్య ఏమిటో తెలుసుకొని, సమస్యతో సంబంధమున్న వారందరు చెప్పే మాటలను శ్రద్ధగా వినండి.
  2. వారు చెప్పిన దానంతటిని రహస్యంగా ఉంచండి. ఏ విషయమూ ఇతరులతో చెప్పకండి.
  3. ఒకరితో ఒకరం ఎలా ప్రవర్తించాలో తెలిపే వాక్యభాగాలను కలిసి చదవండి. ఉదా: ఫిలిప్పీ 2వ అధ్యాయం మరియు 1 కొరింథి.13వ అధ్యాయం.
  4. ఒకరినొకరు క్షమించగలగడానికి దేవుని కృప కొరకు ప్రార్థించండి.
  5. కుటుంబంలోని సభ్యులందరు ఒకరికొకరు ప్రేమతో సేవచేసుకోవడానికి వివిధ మార్గాలను అన్వేషించడానికి వారికి సహాయం చేయండి. ఇంటి యాజమాని మిగిలిన సభ్యులకు మాదిరిగా ఉండాలి. కుటుంబ సభ్యులందరికి నాయకునిగా, తగ్గింపు అంటే ఏమిటో, సేవ చేయడమంటే ఏమిటో క్రీస్తువలె చూపించడానికి త్యాగపూరితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి.

**3. మీ జతపనివారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమ ప్రణాళిక రూపొందించుకొండి.**

ప్రస్తుతావసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

1 సమూ.3వ అధ్యాయం నుండి బాలుడైన సమూయేలు దేవుని స్వరం విన్న కథను చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి.

పాఠం మొదటి భాగంలోని ప్రశ్నలడగండి.

భర్తలు తమ కుటుంబాలను ప్రేమించి వారికి త్యాగపూరితంగా సేవచేయాలని బైబిల్ బోధిస్తుంది. తన భార్య నమ్మకంగా లేకపోయినా ఆమెను బానిసత్వం నుండి విడిపించి, క్షమించి, తనతో శాంతియుతంగా జీవించడమెలాగో నేర్పించిన హోషేయ కథ ఆ విషయాన్ని వివరిస్తుంది.

పౌలు క్రైస్తవ కుటుంబాలకు ఇచ్చిన ఉపదేశాన్ని ఎఫెసి 5:21–6:4 లోని వాక్యభాగంలో చదవండి.

పాఠం మొదటి భాగంలో మీరు కనుగొన్న విషయాలను గూర్చి ప్రశ్నలడగండి.

**వివరించండి :**


- చాలా సంస్కృతులలో భార్యలు తమ భర్తలకు సేవచేయాలనీ, పిల్లలు తమ తల్లిదండ్రులకు లోబడాలనీ నిర్దేశించబడింది. ఎఫెసి 5, 6 అధ్యాయాలలో బైబిల్ కూడా అదే విషయం బోధిస్తుంది. అయితే క్రైస్తవులందరూ ఒకరికొకరు అంకిత భావంతో సేవచేయాలని కూడా బైబిల్ బోధిస్తుంది. కుటుంబంలో ప్రతి వ్యక్తికీ ఇతరులకు ప్రేమతోనూ తగ్గింపుతోనూ, సేవచేసే అవకాశం వస్తుంది.

- ఒక భార్య తన భర్తను గౌరవించడం ద్వారా తల్లిదండ్రులను గౌరవించాలని పిల్లలకు బోధిస్తుంది. క్రీస్తును గౌరవించడమంటే ఏమిటో కూడా వారు నేర్చుకొంటారు.
- భర్త యొక్క ప్రేమ తన సంఘాన్ని ప్రేమించిన క్రీస్తు ప్రేమవంటిదని పౌలు పోల్చాడు. క్రీస్తు మన కొరకు తన ప్రాణాలనర్పించాడు. ఒక భర్త తన భార్యపట్ల చూపించే త్యాగపూరితమైన ప్రేమ, తన సంఘంపట్ల క్రీస్తు చూపించిన ప్రేమకు ఉదాహరణగా నిలుస్తుంది.

పాఠం మొదటి భాగంలోని **ప్రశ్నలడగండి.**

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యోబు 1:5 చదవండి ఒక మంచి తండ్రియైన యోబు తన బిడ్డల కొరకు బలుల నర్పించాడు. మనం ప్రభురాత్రి భోజనంలో పాల్గొన్నప్పుడు, మన పరలోకపు తండ్రి అన్నింటికన్నా గొప్ప త్యాగం చేశాడని జ్ఞాపకం చేసుకొంటాం, ఆయన మనలను ఎంత ప్రేమించాడంటే తన కుమారున్ని మన కొరకు అర్పించాడు.

**పిల్లలు** తాము సిద్ధపర్చుకొన్న నాటికను లేదా కవితను ప్రదర్శించాలి లేదా ప్రశ్నలడగాలి.



హోషేయా 3వ అధ్యాయం నుండి, అపనమ్మకస్థురాలైన తన భార్యను క్షమిచిన హోషెయా కథను చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి.

దేవుడు తమ కుటుంబాలను ఏ విధంగా మార్చాడో వివరిస్తూ తమ కుటుంబాలకు సేవచేసే మార్గాలను ఆచరణాత్మకంగా ఎలా కనుగొన్నారో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

ఇద్దరు ముగ్గురు చొప్పున గుంపులుగా ఏర్పడి ఒకరికొరకొకరు ప్రార్థించాలి. అవసరమైన సలహాలనిచ్చుకోవాలి మరియు తమ కుటుంబాలతో అనుదినం క్రమం తప్పకుండా కుటుంబ ప్రార్థనను చేసుకొనేందుకు ప్రణాళికలు తయారుచేసుకోవాలి.

అందరూ కలిసి ఎపెసి 5:21 **కంఠస్థం చేయాలి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net